ప్రకాశం జిల్లా తేది:17.02.2025

ప్రజా ఫిర్యాదులపై తక్షణ చర్యలు చేపట్టి భాదితుల పక్షాన అండగా నిలవాలి: ప్రకాశం జిల్లా ఎస్పీ శ్రీ A R దామోదర్ ఐ.పి.యస్ గారు.

డిజిటల్ అరెస్ట్ పేరిట జరిగే సైబర్ మోసాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి: జిల్లా ఎస్పీ గారు

పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెస్సల్ కార్యక్రమంకు 81 ఫిర్యాదులు

ప్రజా ఫిర్యాదులను పరిష్కారించుటకు సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పీ గారు మరియు పోలీస్ అధికారులు ప్రజా ఫిర్యాదుల పరిష్కార కార్యక్రమం (పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెస్సల్ సిస్టమ్) నిర్వహించారు. ఈ కార్యక్రమం ద్వారా జిల్లా నలువైపులా నుండి విచ్చేసిన ప్రజలు వారి ఫిర్యాదుల గురించి జిల్లా ఎస్పీ గారు మరియు పోలీస్ అధికారులుకు విన్నవించుకున్నారు. ఎస్పీ గారు ఫిర్యాదుదారులతో ముఖాముఖీగా మాట్లాడి వారి ఫిర్యాదుల గురించి సవివరంగా అడిగి తెలుసుకుని, వాటిని చట్టపరిధిలో త్వరితగతిన పరిష్కరిస్తామని వారికి భరోసా కల్పించారు.

ఈ కార్యక్రమంలో అందిన ఆయా ఫిర్యాదులపై జిల్లా ఎస్పీ గారు సంబందిత పోలీస్ స్టేషన్ అధికారులతో మాట్లాడి వెంటనే చట్ట ప్రకారం విచారణ జరిపి భాదితులకు త్వరితగతిన న్యాయం అందించేలా చూడాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎక్కువగా కుటుంబ కలహాలు, భర్త/అత్తారింటి వేధింపులు, చీటింగ్/జాబ్ ఫ్రాడ్, భూ వివాదాలు మరియు ఇతర సమస్యల గురించి ప్రజా పిర్యాదులు వచ్చాయి.

ఈ కార్యక్రమంలో వచ్చిన ఫిర్యాదుల్లో కొన్ని....

వాట్సాప్ ద్వారా తమకు వీడియో కాల్ చేసి పోలీస్, సిబిఐ అధికారులమని నమ్మించి మీపై బెంగుళూరు లో పోలీస్ కేసు నమోదైనదని భయబ్రాంతులకు గురి చేసి అరెస్ట్ చెయ్యకుండా బెయిల్ ఇవ్వాలంటే డబ్బులు కట్టాలని చెప్పి తమ అకౌంట్ నుండి డబ్బులు RTGS మరియు ఫోన్ పే ద్వారా వారి అకౌంట్ కి ట్రాన్స్ఫర్ చేయించుకొని మోసం చేశారని కనిగిరికి చెందిన ఓ బాధితుడు ఫిర్యాదు.

తనకు రైల్వేలో ఉద్యోగం ఇప్పిస్తానని నమ్మబలికి ఒంగోలుకు చెందిన ఒక వ్యక్తి తన వద్ద నుండి కొంత డబ్బులు తీసుకొని తనకు ఫేక్ అపాయింట్మెంట్ ఆర్డర్ ఇచ్చి మోసం చేయడమే కాకుండా కట్టిన డబ్బులు తిరిగి ఇవ్వడం లేదని, తనకు న్యాయం చెయ్యమని పల్నాడు జిల్లాకు చెందిన ఒక వ్యక్తి ఫిర్యాదు.

సైబర్ మోసగాళ్ళు అమాయక ప్రజల ఫోన్ నెంబరు, ఆధార్, బ్యాంక్ అకౌంట్ వివరాలు పలు మార్గాల్లో తెలుసుకొని సిబిఐ, ఈడి, కస్టమ్, ఏసీబీ అధికారుల్లా వాయిస్/వీడియో కాల్ చేసి ముందుగానే సేకరించిన మీ వివరాలన్నీ చెప్పి మీ పిల్లలు/భర్త/కుటుంబ సభ్యులు తప్పు చేసి మా ఆధీనంలో ఉన్నారని లేదా మీపై క్రిమినల్ కేసు నమోదైనదని, మీ పేరుపై ఉన్న సిమ్ కార్డుతో మరొక వ్యక్తి నేరాలు చేశారని భయపెడతారని, అచ్చం పోలీస్ అధికారులా మాదిరి లోగోస్ కనపడేలా ప్రశ్నలు అడుగుతూ భయపెడుతూ మిమ్మల్ని డిజిటల్ అరెస్ట్ చెయ్యకుండా ఉండాలంటే మీ అకౌంట్ లో ఉన్న

డబ్బుని వారి ఖాతాల్లోకి ట్రాన్స్‌ఫర్ చేయాలని, నేరం చేయలేదని రుజువు అయ్యాక.. ఆ డబ్బును తిరిగి మీకు ట్రాన్స్‌ఫర్ చేస్తామని నమ్మించి మీ అకౌంట్ల నుండి లక్షల్లో కాజేస్తారని జిల్లా ఎస్పీ గారు  తెలియజేసారు.

ఎన్ఫోర్స్మెంట్ ఏజెన్సీస్ ఎప్పుడూ కూడా లోకల్ పోలీసులను సంప్రదించకుండా ఎవర్ని అరెస్ట్ చేయరని, మీకు తెలియని వాళ్ళ నుండి అనుమానాస్పదంగా వీడియో కాల్స్ వస్తే కాల్ లిఫ్ట్ చేయకపోవడమే ఉత్తమమని, ఏదైనా అనుమానం ఉంటే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలి లేదా హెల్ప్ లైన్ నెంబర్ *1930* కు కాల్ చెయ్యాలని లేదా నేషనల్ సైబర్ క్రైమ్ రిపోర్టింగ్ పోర్టల్ *www.cybercrime.gov.in* లో ఫిర్యాదు చేయాలని జిల్లా ఎస్పీ గారు తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఒంగోలు రూరల్ సీఐ యన్.శ్రీకాంత్ బాబు, సింగరాయకొండ సీఐ హాజరత్తయ్య, ఒంగోలు ట్రాఫిక్ సీఐ పాండు రంగారావు, ప్రజా సమస్యల పరిష్కార వేదిక ఎస్సైలు రజియా సుల్తాన్, ప్రభాకర్ రెడ్డి మరియు సిబ్బంది పాల్గొన్నారు.






ROLL OF HONOUR OF SUPERINTENDENTS OF POLICE PRAKASAM DISTRICT